యుద్ధ ప్రాతిపదికన వివో బిల్డింగ్ నిర్మాణం పనులు

స్లాబ్ పనులను కొబ్బరికాయలు కొట్టి ప్రారంభించిన సర్పంచ్ ఉడిగే విజయ రాజశేఖర్

సైదాపూర్ (వాయిస్ టుడే): మండలంలోని దుద్దెనపల్లి గ్రామంలో వివో విజేత మహిళా సంఘాల నిర్మాణంలో భాగంగా సోమవారం స్లాబ్ పోసే కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ ఉడిగే విజయ రాజశేఖర్ కొబ్బరికాయలు కొట్టి పనులను ప్రారంభించారు.ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న మహిళా సంఘం భవనాల నిర్మాణం పనులు యుద్ధ ప్రాతిపదికన జరుగుతుందో మహిళల్లో ఆనందం వ్యక్తం అవుతుందని సర్పంచ్ తెలిపారు.స్వంత భవనం లేక ఇబ్బందులు పడుతున్న దృశ్య వెంటనే నిధులు మంజూరు చేసిన మంత్రి పొన్నం ప్రభాకర్ కు వారు ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చాడ కొండల్ రెడ్డి,గ్రామ పంచాయతీ కార్యదర్శి రావుల శ్రీనివాస్,మహిళా సంఘంల వివోఏలు కోడం హైమావతి,గుండేటి సునీత,,కాంగ్రెస్ పార్టీ విలేజి అధ్యక్షుడు తాళ్లపేల్లి చిన్న వెంకటేశం,ఫీల్డ్ అసిస్టెంట్ తాళ్లపేల్లి సతీష్,పంచాయతీ రాజ్ శాఖ ఏఈ మజీద్ హుస్సేన్,వార్డ్ మెంబర్స్ కొండబత్తిని విజయలక్ష్మి, అమ్మిగల్ల అనిల్,వేముల లత,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీ ఆశ వర్కర్స్‌కు నెలకు 18 వేల రూపాయలు వేతనం పెంచి ఇస్తామని చెప్పడం జరిగింది దాని వెంటనే అమలు చేయాలి

ఉద్యోగ భద్రత కల్పించాలి: సి ఐ టి యూ డిమాండ్

నిర్మల్ జిల్లా ప్రతినిధి (వాయిస్ టుడే)ఆగస్టు 03: టీఎన్జీవో భవనంలో ఆశ వర్కర్స్ జిల్లా కమిటీ సమావేశనికి ముఖ్యఅతిథిగా హాజరై ఈ సందర్భంగా సి ఐ టి యూ జిల్లా ప్రధాన కార్యదర్శి బొమ్మెనసురేష్ మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం కార్మిక హక్కులు, సౌకర్యాలపై దాడి చేస్తూ యజమానులకు ప్రయోజనం కల్గించే విధంగా 2025 నవంబర్ 21న 4 లేబర్ కోడ్లను అమల్లోకి తెచ్చింది. 29 కార్మిక చట్టాలను రద్దు చేసింది. వీటివల్ల కార్మికులు, ఉద్యోగులపై పని భారం పెరుగుతుంది. జీతభత్యాలు పెరగవు. ఉద్యోగ భద్రత ఉండదు. సంక్షేమ పథకాల అమలు నీరుగారుతుంది. వీటిని దేశవ్యాప్తంగా అన్ని కార్మిక సంఘాలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయి. రద్దు చేయాలని డిమాండ్ చేస్తున్నాయి. కనీస వేతనం 26వేల రూపాయలు ఆశ వర్కర్లకు వేతనం పెంచాలి, ఉద్యోగ భద్రత కల్పించాలి, రిటర్మెంట్ బెనిఫిట్స్ కల్పించాలి, కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీని అమలు చేయకపోతే, ఇదే నెలలో ఆశా వర్కర్స్ రాష్ట్రవ్యాప్తంగా, సమ్మెకు చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించడం జరుగుతుంది. తెలంగాణ ఆశా వర్కర్ యూనియన్ సి ఐ టి యూ జిల్లా కార్యదర్శి పి.గంగామణి మాట్లాడుతూ ఆశా వర్కర్లకు పారిదోషకంతోనే పనిచేస్తున్నారు, ఆంధ్రప్రదేశ్ లో పిక్స్ వేతనం అమలు అవుతుంటే, తెలంగాణ రాష్ట్రంలో పారిదోషకంతో కాలం వెలదీస్తున్నారు, జాబ్ సార్ కి సంబంధం లేని బి ఎల్ ఓ లో డ్యూటీలు కూడా శాలతో చేయించడం పని భారాన్ని పెంచడం, మానసిక ఒత్తిడికి గురి చేయడం జరుగుతుంది. జాబ్ చెక్కు సంబంధించిన పనిలే ఆశ వర్కర్లకు చేయించాలి, ఉద్యోగ భద్రత కల్పించాలి. మహాత్మాగాంధీ ఉపాధి హామీ పథకంలో మార్పులు చేశారు. దీనివల్ల వ్యవసాయ కార్మికుల ఉపాధి దెబ్బతింటుంది. నూతన విద్యా విధానం వల్ల విద్యా రంగం పూర్తిస్థాయి కార్పొరేటీకరణ అవుతోంది. విద్యుత్ సవరణ బిల్లు వల్ల వినియోగదారులపై భారం పడుతోంది. ప్రభుత్వ విద్యుత్ రంగం ప్రైవేట్ పరం అవుతోంది. రైతుల గిట్టుబాటు ధర ఇతర సమస్యలు ఎదుర్కొంటున్నారు. వీటన్నింటికీ నిరసనగా దేశవ్యాప్తంగా అన్ని కేంద్ర రాష్ట్ర కార్మిక సంఘాలు, సంయుక్త కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో 2026 ఆగస్టు 10న జైల్ భరో కార్యక్రమానికి పిలుపునిచ్చాయి. దేశవ్యాప్తంగా కార్మికులు, ఉద్యోగులు, వివిధ స్కీంలలో పనిచేస్తున్న అందరూ పాల్గొనాలని పిలుపునిచ్చాయి.కావున మా యూనియన్ తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ (సిఐటియు) రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఆ రోజు జరుగు జైల్ భరో నిరసనల్లో జిల్లా లో ఉన్న ఆశా వర్కర్స్ అందరూ పాల్గొన్నాలి. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు బి సుజాత జిల్లా ఉపాధ్యక్షులు విజయ, సుగుణ, ఇంద్రమాల, జిల్లా సహాయ కార్యదర్శి కమల,విజయ,జిల్లా కమిటీ సభ్యులు శ్యామల,రాధా లక్ష్మి తదితరులు పాల్గొన్నారు

శ్రీకాళహస్తిలో చిత్తూరు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, ఐఏఎస్

శ్రీకాళహస్తి(వాయిస్ టుడే)ఆగస్టు 03: శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానంలో చిత్తూరు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, ఐఏఎస్ కుటుంబ సభ్యులతో కలిసి శ్రీకాళహస్తీశ్వర స్వామివారిని దర్శించుకున్నారు. చిత్తూరు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, ఐఏఎస్ కుటుంబ సభ్యులతో కలిసి ఈరోజు శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానాన్ని సందర్శించి, శ్రీ స్వామి అమ్మవార్లను దర్శించుకుని ప్రత్యేక ఆశీర్వాదాలు తీర్థ ప్రసాదాలు స్వామి అమ్మవారి చిత్రపటం పొందారు.ఈ సందర్భంగా ఆలయ అధికారులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి, దర్శన ఏర్పాట్లను పర్యవేక్షించారు.ఈ కార్యక్రమంలో ఆలయ ఏఈఓ విద్యాసాగర్ రెడ్డి, ప్రోటోకాల్ ఏఈఓ పి లోకేష్ బాబు , తాసిల్దార్ సుబ్రహ్మణ్యం, ఆలయ పర్యవేక్షకులు నాగభూషణం యాదవ్ , ఆలయ ఇన్స్పెక్టర్ ఎం హరియాదవ్ దేవస్థానం అధికారులు, అర్చకులు, వేద పండితులు, ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఎఫ్ఆర్‌సీతో అర్హులైన లబ్ధిదారులకు సంక్షేమ పథకాలు

ప్రతి రేషన్ కార్డుదారు సద్వినియోగం చేసుకోవాలి

న్యాల్కల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కె. భాస్కర్ రెడ్డి పటేల్

ఝరాసంగం, ఆగస్టు 3 (వాయిస్ టుడే) : రాష్ట్ర ప్రభుత్వం నిరుపేదలకు న్యాయం చేయాలనే సంకల్పంతో తెలంగాణ ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి ప్రవేశపెట్టిన ఫ్యామిలీ రిజిస్టర్ సర్టిఫికెట్ (ఎఫ్ఆర్‌సీ) శుభపరిణామమని న్యాల్కల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొత్తపల్లి భాస్కర్ రెడ్డి పటేల్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఒక కుటుంబానికి సంబంధించిన సమగ్ర సమాచారాన్ని ఒకే ధ్రువపత్రంలో అందించే విధంగా రూపొందించిన ఎఫ్ఆర్‌సీ ద్వారా ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలను అర్హులైన లబ్ధిదారులకు మరింత పారదర్శకంగా, సమర్థవంతంగా అందించేందుకు అవకాశం కలుగుతుందన్నారు. ఈ దిశగా ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు అభినందనీయమని పేర్కొన్నారు.

అన్ని వర్గాల ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఆయన అన్నారు. దేశ స్వాతంత్ర్యం అనంతరం పేదల అభ్యున్నతి కోసం అనేక సంక్షేమ పథకాలను అమలు చేసి వారికి న్యాయం చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కిందని తెలిపారు. ప్రతి రేషన్ కార్డుదారు ఎఫ్ఆర్‌సీని తప్పనిసరిగా పొందడంతో పాటు సద్వినియోగం చేసుకుని ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాల ప్రయోజనాలను పూర్తిస్థాయిలో పొందాలని కొత్తపల్లి భాస్కర్ రెడ్డి పిలుపునిచ్చారు.

ఫీజుల బకాయిలు విడుదలకు బీజేవైఎం ఆందోళన.. సంతకాల సేకరణ కార్యక్రమం

నిర్మల్ జిల్లా ప్రతినిధి (వాయిస్ టుడే) ఆగస్టు 03: భారతీయ జనతా యువ మోర్చా (బీజేవైఎం) ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థులకు పెండింగ్‌లో ఉన్న సుమారు ?15,000 కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్ మరియు స్కాలర్‌షిప్‌లను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ, విద్యార్థుల సమస్యలను తెలుసుకొని సంతకాల సేకరణ కార్యక్రమం నిర్మల్ జిల్లా కేంద్రంలోని పలు కళాశాల లో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం జిల్లా అధ్యక్షులు నిరంజన్ రెడ్డి పాల్గొని, రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల భవిష్యత్తుతో నిర్లక్ష్యంగా వ్యవహరించకుండా వెంటనే పెండింగ్ బకాయిలను విడుదల చేసి, విద్యార్థులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు సూరజ్ నాయక్, సాత్విక్ బీజేవైఎం నాయకులు కందుల హరీష్, వెంకటేష్ భరత్, విజయ్, సృజన్ బంటి, చరణ్, దీక్షిత్, అనిల్ శ్రీకాంత్, మధు, ప్రణయ్ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

భైంసా - కుబీర్ రహదారి మరమ్మతులు చేపట్టాలి

ఎమ్మెల్యే రామారావు పటేల్

ముధోల్ యువ నాయకుడు కంబ్లే సాహెబ్ రావు విజ్ఞప్తి

నిర్మల్ జిల్లా ప్రతినిధి (వాయిస్ టుడే)ఆగస్టు 03: భైంసా నుండి కుబీర్ వెళ్లే ప్రధాన రహదారి, ముఖ్యంగా మీర్జాపూర్ నుండి కుబీర్ వరకు అక్కడక్కడా పూర్తిగా ఖరాబై ప్రయాణికులకు నరకంలా మారింది . గుంతలమయమైన ఈ రోడ్డుపై ప్రయాణించడం నిత్యం ప్రమాదకరంగా మారిందని ముధోల్ నియోజకవర్గ యువ నాయకుడు కంబ్లే సాహెబ్ రావు ఆవేదన వ్యక్తం చేశారు. తానే స్వయంగా క్షేత్రస్థాయికి వెళ్లి, అధ్వాన్నంగా మారిన రహదారిని పరిశీలించి వీడియో తీసినట్లు ఆయన తెలిపారు.ప్రధాన సమస్యలు ఇవే:

రహదారి దుస్థితి: మీర్జాపూర్ నుండి కుబీర్ వరకు రోడ్డు అక్కడక్కడా పూర్తిగా కొట్టుకుపోయి పెద్ద పెద్ద గుంతలు పడ్డాయి.వాహనదారుల ఇబ్బందులు: నిత్యం వందలాది వాహనాలు తిరిగే ఈ మార్గంలో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.ప్రమాదాల పొంచి ఉన్న భయం: రాత్రి వేళల్లో ఈ గుంతలు కనిపించక ద్విచక్ర వాహనదారులు కిందపడి గాయాలపాలవుతున్నారు.ఎమ్మెల్యే కి విజ్ఞప్తి: స్థానిక ముధోల్ నియోజకవర్గ శాసనసభ్యులు పవర్ రామారావు పటేల్ ఈ సమస్యపై తక్షణమే స్పందించాలని కంబ్లే సాహెబ్ రావు కోరారు. అధికారులు, కాంట్రాక్టర్లతో మాట్లాడి ఈ దెబ్బతిన్న రోడ్డుకు వెంటనే ప్రత్యేక నిధులు మంజూరు చేయించి, యుద్ధప్రాతిపదికన మరమ్మతులు చేపట్టాలని, ప్రజల ప్రయాణ కష్టాలను తీర్చాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

ఉపాధ్యాయుల సమస్యలు ప్రభుత్వం పరిష్కరించాలి

రాయికల్ (వాయిస్ టుడే): రాయికల్ సోమవారం నిర్వహించిన మండల సర్వ సభ్య సమావేశంలో ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులకు వెంటనే పీఆర్సీ మరియు డీఏలు ఇచ్చి... హెల్త్ కార్డుల సమస్యలు పరిష్కరించాలని పీఆర్ టీయూ రాయికల్ మండల శాఖ అధ్యక్షులు అంతడుపుల గంగారాజం, ప్రధాన కార్యదర్శి రాపర్తి నర్సయ్యలు ప్రభుత్వాన్ని కోరారు. ఈ సమస్యలపై రాష్ట్ర, జిల్లా శాఖలు ప్రభుత్వానికి ప్రాతినిధ్యం చేయాలని మండల కార్యవర్గం కోరింది . ఈ కార్యక్రమంలో పీఆర్ టీయూ రాష్ట్ర కార్యదర్శులు గాజెంగి రాజేశం,లక్కడి రాజిరెడ్డి, జిల్లా కార్యదర్శి దొంతి సతీష్,మండల అసోసియేట్ అధ్యక్షులు అభయ్ రాజ్, కార్యదర్శులు సిలివేరి రమేష్, ఉషకోల రాము పాల్గొన్నారు.

వెడ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో బొజ్జన్న బువ్వ

నిరుపేదల ఆకలి తీర్చడమే బొజ్జన్న బువ్వ లక్ష్యం

నిర్మల్ జిల్లా ప్రతినిధి (వాయిస్ టుడే)ఆగస్టు 03 ఉట్నూర్ : ఉట్నూర్ ఐటీడీఏ కి ఏజెన్సీ ప్రాంతంలోని అధికారులకు సమస్యలు తెలిపేందుకు,సుదూర ప్రాంతాల నుండి ప్రతి సోమవారం ప్రజావాణి కి దరఖాస్తులు సమర్పించేందుకు వచ్చే గిరిజన ప్రజలకు,ఇబ్బంది కలగకుండా వారి ఆకలి తీర్చడమే లక్ష్యంగా ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ వెడ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రారంభించిన బొజ్జన్న బువ్వ కార్యక్రమానికి అశేష స్పందన పొందుతూ ఏజెన్సీ ప్రాంత ప్రజలకు అండగా నిలుస్తుంది.

సీఎం రిలీఫ్ ఫండ్‌తో నిరుపేదలకు ఆర్థిక భరోసా సీఎం రిలీఫ్ ఫండ్ చెక్ పంపిణీ

ఝరాసంగం, ఆగస్టు 3 (వాయిస్ టుడే): ఝరాసంగం మండలంలోని మాచునూర్ గ్రామంలో ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎం రిలీఫ్ ఫండ్) పేద, మధ్యతరగతి కుటుంబాలకు ఎంతో ఉపయోగకరమైన సంక్షేమ పథకమని సంగారెడ్డి జిల్లా డీసీసీ ఉపాధ్యక్షులు మొహమ్మద్ ముల్తానీ అన్నారు. ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటూ వైద్య చికిత్స చేయించుకోలేని నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా అందుతున్న ఆర్థిక సాయం వారి జీవితాల్లో ఆశాకిరణంగా మారుతోందని పేర్కొన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ప్రభుత్వం అందిస్తున్న సీఎం రిలీఫ్ ఫండ్‌ను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రజా సంక్షేమమే లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న ఈ పథకం ద్వారా వేలాది కుటుంబాలు లబ్ధి పొందుతున్నాయని తెలిపారు. పేద ప్రజలకు అండగా నిలుస్తున్న ఈ సంక్షేమ కార్యక్రమాన్ని మరింత విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన అవసరం ఉందన్నారు. ఈ సందర్భంగా మాచునూర్ గ్రామానికి చెందిన లబ్ధిదారురాలు పెద్దగొల్ల భాగ్యమ్మకు మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు/మంజూరు పత్రాన్ని మొహమ్మద్ ముల్తానీ అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు శశికళ, నరసింహ, మ్యాతరి విద్యాసాగర్, వార్డు సభ్యులు మైనుద్దీన్, అశోక్, రాణమ్మ, శాంతప్ప, యూత్ కాంగ్రెస్ నాయకుడు ప్రశాంత్, స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళా కార్యకర్తలు, గ్రామ పెద్దలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

గొల్లపేట్ శ్రీ మహా పోచమ్మ ఆలయంలో బోనాల సంబరాలు

గొల్లపేట్ శ్రీ మహాపోచమ్మ ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమం పాల్గొన్న గొల్లపేట్ కౌన్సిలర్ వినీషా లక్ష్మీ డాక్టర్ కృష్ణమోహన్

నిర్మల్ జిల్లా ప్రతినిధి (వాయిస్ టుడే) ఆగస్టు 03: ఆదివారం రోజు నిర్మల్ జిల్లా కేంద్రంలోని గొల్లపేట్ శ్రీ మహా పోచమ్మ ఆలయంలో బోనాల పండుగ ఉత్సవాలు ఘనంగా జరిగాయి. ఈ ఉత్సవాల్లో ముఖ్య అతిథిగా గొల్లపేట్ కౌన్సిలర్ వినీషా లక్ష్మి డాక్టర్ కృష్ణమోహన్ పాల్గొన్నారు. అమ్మవారికి బోనం సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గొల్లపేట్ శ్రీ మహా పోచమ్మ అమ్మవారి ఆలయాన్ని దర్శించుకొని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అదేవిధంగా చిలుకల చిన్నమ్మ, ఆ రెల్లి మైసమ్మ, మారెమ్మ, కోలుకుంట్ల పోచమ్మ , కిల్ల మైసమ్మ, బంగల్ పేట్ శ్రీ మహాలక్ష్మి, గొల్లపేట్ శ్రీ మంద పోచమ్మ దేవాలయాలను సందర్శించి గొల్లపేట్ వార్డు భక్తులందరూ ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో కౌన్సిలర్ దంపతులకు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అయిన బోనాల పండుగను ప్రతి ఒక్కరూ భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలని కోరారు. శ్రీ మహా పోచమ్మ ఆశీస్సులతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ప్రార్థించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గొల్లపేట్ వార్డు పెద్దమనుషులు సింగరి జగదీశ్వర్, దేవి పరమేశ్వర్, మద్దెల రాజేందర్, బిట్ల రాజేశ్వర్, సిద్ధ సాయన్న, బొమ్మేత ప్రవీణ్, అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కుంటోల్ల వెంకటస్వామి, కోరిపెల్లి శ్రీనివాస్ , దేవి రాజేందర్, జాన రాజేశ్వర్, సింగరి సుదర్శన్, సిద్ధ రాజేశ్వర్, సింగరి సత్యనారాయణ, దేవి శ్రీనివాస్, సంద రాజేశ్వర్, దేవి రాజ్ కుమార్, అంబేద్కర్ యూత్ సభ్యులు మేష హరీష్, సిద్ధ విజయ్, శ్రావణ్, దేవి ప్రవీణ్, ఆలయ కమిటీ సభ్యులు, మహిళా భక్తులు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

విద్యార్థులు దేశ సాంస్కృతి సంప్రదాయాలు అలవర్చుకోవాలి

హుజూర్ నగర్: ఆగస్టు, 03, (వాయిస్ టుడే ప్రతినిధి): హుజూర్ నగర్ పట్టణంలోని పెరల్ ఇన్ఫినిటీ ఇంటర్నేషనల్ పాఠశాలలో సోమవారం మెహందీ వేడుకలను విద్యార్థినీలు ఆనందోత్సవాల మధ్య జరుపుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల ఎస్ఓ డి ప్రకాష్, ప్రిన్సిపాల్ జోమి మాట్లాడుతూ.. భారతదేశ సంస్కృతి, సంప్రదాయాలను విద్యార్థులు చిన్నతనం నుండే అలవర్చుకోవాలని అన్నారు.గోరింటాకు పెట్టుకోవడం వలన ఎన్నో లాభాలు ఉన్నాయని,శరీరానికి చల్లదనంతో పాటు వర్షాకాలంలో వచ్చే చర్మ సమస్యలు రాకుండా ఉంటాయని తెలిపారు. అనంతరం విద్యార్థులు స్నేహితుల దినోత్సవాన్ని పురస్కరించుకొని ఒకరికొకరు చేతులకి ఫ్రెండ్షిప్ బ్యాండ్ లను కట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.